Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 207 | హైదరాబాద్ | శనివారం 20 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కల్తీపై రేవంత్ ఉక్కుపాదం

## హైడ్రా తరహాలో స్పెషల్ ఫోర్స్

### సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో.. విశేష అధికారాలు

### కట్టబెట్టే యోచన.. కార్యచరణ సిద్ధం చేస్తున్న సర్కార్



(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

నిన్న పిండి పదార్థాలు.. వెజిటబుల్ ఫ్యాట్స్, ఇతర కొవ్వు పదార్థాలతో కల్తీ పన్నీర్ తయారు చేస్తున్న కేంద్రాలపై హెచ్‌ఫాస్ట్ పోలీసులు దాడులు చేసి, సుమారు 8.25 క్వింటాళ్ల కల్తీ పన్నీర్ స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం చార్మినార్ ప్రాంతంలో అనుమతిలేని ఫాస్ట్‌పుడ్ గోదాములపై దాడి చేసి సుమారు 110 కిలోల తయారు చేసిన ఫ్రైడ్ చికెన్, 6 టన్నుల వంట నూనె, కృత్రిమ ఆహర రంగులు స్వాధీనం చేసుకున్నారు. మనం తినే ఆహార పదార్థాలన్నీ కల్తీమయంగా మారిపోయాయి. తినే తిండి దగ్గరి నుంచి తాగే నీటి వరకు అన్నీ కల్తీలు చేస్తున్నారు. ప్రతీ వస్తువులోనూ కల్తీ జాడలు ఉండటంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా పరిగణిస్తున్నారు. ఇకపై కల్తీ జరగకుండా.. కల్తీ చేసేవారిపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కల్తీలకు చెక్ పెట్టేందుకు ఏకంగా ఒక స్పెషల్ ఫోర్స్‌ను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**కల్తీకి చెక్ పెట్టేందుకు స్పెషల్ ఫోర్స్**

హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆక్రమణలు, చెరువులు కుంటల్లో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ.. పెను సంచలనం సృష్టిస్తూ.. కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా .. డ్రగ్స్, గంజాయి సహా మత్తు పదార్థాల ముఠాల పాలిట శత్రువుగా మారిన ఈగల్ ఫోర్స్ లాగానే వస్తువుల్లో కల్తీని నియంత్రించేందుకు ఒక పవర్‌ఫుల్ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టింది. అయితే ఈ స్పెషల్ ఫోర్స్ కేవలం తనిఖీలు మాత్రమే చేయకుండా.. కల్తీ కేటుగాళ్లపై సెర్చ్ అండ్ సీజ్ ఆపరేషన్లు నిర్వహించడం, వారికి భారీగా జరిమానాలు విధించేలా విశేషమైన అధికారాలను కట్టబెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్, హెల్త్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేయనున్న ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని బాస్‌గా నియమించే ఆలోచనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి.. ఇప్పటికే సమగ్ర ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఏ రకంగా ఉక్కుపాదం మోపుతోందో.. అదే విధంగా కల్తీ దందాపైనా దూకుడుగా వ్యవహరించేలా

- మిగతా 2వ పేజీలో

**ఈ స్పెషల్ ఫోర్స్ కేవలం తనిఖీలు మాత్రమే చేయకుండా.. కల్తీ కేటుగాళ్లపై సెర్చ్ అండ్ సీజ్ ఆపరేషన్లు నిర్వహించడం, వారికి భారీగా జరిమానాలు విధించేలా విశేషమైన అధికారాలను కట్టబెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్, హెల్త్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేయనున్న ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని బాస్‌గా నియమించే ఆలోచనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది.**



## సాధారణం కన్నా 6-7 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

### 17 జిల్లాల్లో తీవ్ర వడగాలులు

హైదరాబాద్: అసాధారణంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో రాష్ట్రం ఉడికిపోతోంది. వేడి, ఉక్కపోతతో శుక్రవారం జనం అల్లాడిపోయారు. ఉత్తర తెలంగాణలో మరింతగా భగభగలు పెరిగాయి. 17 జిల్లాల పరిధిలోని 59 మండలాల్లో తీవ్రమైన వడగాలులు వీచాయి. పలుచోట్ల సాధారణం కన్నా 6-7 డిగ్రీలు ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండంలో 34.9 డిగ్రీల సెల్సియస్ నమోదు కావాల్సి ఉండగా 7 డిగ్రీలు పెరిగి 41.9 డిగ్రీలు నమోదయింది. నిజామాబాద్‌లో 7 డిగ్రీలు పెరిగి 41.3, మెదక్‌లో 6.6 డిగ్రీలు పెరిగి 40, హనుమకొండలో 6.6 డిగ్రీలు పెరిగి 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని మరో 116 మండలాల్లో వడగాలులు వీచాయి. అత్యధికంగా మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో 10 మండలాలు, పెద్దపల్లిలో 9, హైదరాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 8 మండలాల్లో వీచాయి. మహబూబ్‌నగర్‌లో సాధారణం కన్నా 5.3, ఖమ్మంలో 4.5,

- మిగతా 2వ పేజీలో



## పంటల కొనుగోళ్లపై చేతులెత్తేసిన ప్రభుత్వం

### వరంగల్ డిక్లరేషన్‌కు పాతరేసిన సీఎం.. హరీశ్‌రావు ఆరోపణ

సిద్దిపేట: "పంటల కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఎన్నికలకు ముందు వరంగల్‌లో రాహుల్‌గాంధీ పుట్టినరోజున రైతు డిక్లరేషన్‌ను ప్రకటించారు. తాజాగా ఆయన పుట్టినరోజు సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ఆ డిక్లరేషన్‌కు బొందపెట్టారు. కేంద్రం ఏ పంటలు ఎంత కొనమంటే.. అంతే సేకరిస్తామని చెప్పడం దుర్మార్గం. ఈ నిర్ణయాన్ని భారాస తీవ్రంగా వ్యతిరేకిస్తోంది" అని భారాస శాసనసభాపక్ష ఉప నాయకుడు హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో వడ్ల కొనుగోలు అంశంపై రేవంత్‌రెడ్డి చేసిన అనుకూల వ్యాఖ్యలు, గురువారం నాటి క్యాబినెట్ సమావేశం తరువాత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించిన

- మిగతా 2వ పేజీలో



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర యుద్ధం

### 80 లక్ష్యాలపై బాంబుల వర్షం

### దాడుల్లో మొత్తం 25 మంది దుర్మరణం

### 21 మంది హిజ్బుల్లా సభ్యులు, ఐదుగురు ఐడీఎఫ్ సైనికులు మృతి

### లెబనాన్‌కు భారీ మూల్యం తప్పదన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

బీరుట్, జూన్ 19: ఇజ్రాయెల్ సైన్యం గురువారం రాత్రికి రాత్రే దక్షిణ, తూర్పు లెబనాన్‌లోని లక్ష్యాలపై ప్రారంభమైన దాడులు శుక్రవారం కూడా కొనసాగాయి. అటు హిజ్బుల్లా ముఠాలు కూడా ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులు చేశాయి. ఈ దాడుల్లో మొత్తం 25 మంది మరణించారు. తమ దేశంలో

- మిగతా 2వ పేజీలో

# ప్రాంతీయ పార్టీల్లో కమలం చిచ్చు..!

## దెబ్బ కొట్టే పథకంలో సక్సెస్

- ఇప్పటికే తృణమూల్, ఆప్‌ల్లో చీలిక
- ఇండి కూటమిని వీడిన డీఎంకే పార్టీ
- ఉద్ధవ్ సేనలో ముసలం
- అర్థం కాని బీఆర్ఎస్ వ్యూహం



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కమలనాథులు మోదీ షా ద్వయం పన్నే పద్మవ్యూహం నుంచి బయటపడటం ఎవరి తరమూ కాదని అంటారు. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వీరిద్దరు ప్రాంతీయ పార్టీలను టార్గెట్ చేశారు. తమకు సవాల్ విసురుతుందన్న భావనలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రాంతీయ పార్టీల ఉనికిని తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టేసేందుకు బీజేపీ గట్టి వ్యూహాన్నే పన్నింది. ఇందులో భాగంగా ప్రాంతీయ పార్టీలను దెబ్బకొట్టే పథకంలో దాదాపు సక్సెస్ అయినట్లే కనిపిస్తోంది. పార్లమెంట్‌లో డీలిమిటేషన్, మహిళా బిల్లు వీగిపోయిన నేపథ్యంలో ప్రాంతీయ పార్టీల్లో విబేధాలు సృష్టించి తమలో చేర్చుకునే పనిలో పడింది. దీంతో జాతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణలు తెరపైకి వస్తున్నాయి.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తదుపరి పరిణామాలతో తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర సంక్షోభంలో మునిగిపోయింది. ఆ పార్టీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు ఎన్సీపీఐ పార్టీలో విలీనం అయ్యారు. దీనికితోడు డీఎంకే కూటమి నుంచి బయటకు రావడం, ఆమ్‌ఆద్మీపార్టీ కి చెందిన రాఘవ్ చద్దా నేతృత్వంలో ఏడుగురు రాజ్యసభ ఎంపీలు ఏకంగా బీజేపీలో విలీనమవ్వడం చూస్తుంటే, ప్రాంతీయ శక్తులను బలహీనపరిచే వ్యూహంలో బీజేపీ చాణక్యం స్పష్టంగా కనిపిస్తోంది. మహారాష్ట్రలో ఉద్ధవ్ సేన కూడా చీలిపోయింది. యూపీలో సమాజ్ వాదీ పార్టీలపై కూడా ఇదే తరహా కత్తి వేలాడుతోంది.

**చట్టానికి దొరకకుండా..**

ప్రాంతీయ పార్టీల్లో చీలిక తీసుకువచ్చి తమలో కలుపుకునే క్రమంలో బీజేపీ చట్టానికి దొరకకుండా ముందుకు సాగుతోంది. రాజ్యాంగంలోని 10వ

- మిగతా 2వ పేజీలో





## టెలిగ్రామ్‌పై నిషేధం సబబే

### నీట్ పేపర్ లీకేజీ నివారణే లక్ష్యం

### కేంద్రం నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు

### టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత



## రాష్ట్రంలో మాఫియా పాలన!

- ఎవరిని కదిలించినా ఇదే చెబుతుండ్రు
- కాంగ్రెస్ సగం సినిమా అట్టర్ ప్లాప్
- తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే
- ఇప్పటినుంచే కార్యకర్తలు కదంతొక్కాలి
- 'సర్'తో జాగ్రత్త.. ఒక్క ఓటు పోవొద్దు
- మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో





## దేశాన్ని ఏలే పాలకులు కావాలి

### గురుకులాల నుంచి 100 మంది అంబేడ్కర్లు రావాలి

- ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పన బాధ్యత నాదే
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి 119 సమీకృత గురుకులాలు ప్రారంభిస్తాం
- ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు సాధించే బాధ్యత తెలంగాణ యువతదే
- యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- గవర్నర్‌తో కలిసి అన్న--అక్క మెంటార్‌షిప్ కార్యక్రమం ఆవిష్కరణ
- 150కోట్ల క్రీడామౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపనలు

# కల్తీపై రేవంత్ ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కొత్త ఫోర్స్‌ను తయారు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో తక్కువ మంది సిబ్బంది ఉండటంతోపాటు.. వారికి నామమాత్రపు అధికారాలు ఉండటంతో కల్తీగాళ్ల ఆటకట్టించడంలో సఫలం కాలేకపోతున్నారు. అదే సమయంలో కల్తీ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని నిందితులు తప్పించుకుంటున్నారు. ఇలాంటివి దృష్టిలో పెట్టుకుని.. ఆ స్పెషల్ ఫోర్స్‌కు సర్వాధికారాలు కల్పించాలని సర్కార్ భావిస్తోంది. మార్కెట్లో దొరికే పాలు, నూనెలు, మసాలాల దగ్గరి నుంచి హోటళ్లలో లభించే ఆహార పదార్థాల వరకు ప్రతి ఒక్క వస్తువుపై ఈ ఫోర్స్ నిరంతర నిఘా పెట్టనుంది. ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఆయా వస్తువుల శాంపిల్స్ సేకరించే అధికారం మాత్రమే కాకుండా.. నేరుగా ఆ వస్తువుల తయారీ కేంద్రాలపై దాడులు చేయడం.. ఆ వస్తువులు, సంబంధిత హోటల్‌ను కూడా సీజ్ చేసేలా చట్టపరంగా అధికారాలు ఇవ్వనున్నారు. కల్తీకి పాల్పడే వారి లైసెన్సులను రద్దు చేయడంతోపాటు వారికి రూ.కోట్లల్లో పెనాల్టీలు విధించి.. ఇంకోసారి అలాంటి కల్తీలకు పాల్పడకుండా చూసేలా రూల్స్‌ను కఠినతరం చేస్తున్నారు. ఈ కల్తీల వెనుక ఎంతటి పెద్ద వారి అండదండలు ఉన్నా.. వదిలిపెట్టకూడదనే స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు. కల్తీ వస్తువుల నిందితులపై నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టేలా ఆ స్పెషల్ ఫోర్స్‌కు ప్రత్యేక న్యాయ విభాగాన్ని కూడా అనుసంధానం చేయనున్నారు. ఈ క్రమంలోనే ఈ స్పెషల్ ఫోర్స్‌ను ఎలా తయారు చేయాలి.. దానికి నిధుల కేటాయింపు, చట్టపరమైన అధికారాలకు సంబంధించి సుదీర్ఘ చర్చ జరిపి రిపోర్ట్‌ను రెడీ చేశారు. త్వరలోనే ఆ రిపోర్ట్‌కు కేబినెట్ ఆమోద ముద్ర వేసి.. అమల్లోకి తీసుకువచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# సాధారణం కన్నా 6–7 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో 4.2 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**నేడు, రేపు వడగాలులు..**

రాష్ట్రంలో శని, ఆదివారాల్లో వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీచేసింది. కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు తెలిపింది.

# టెలిగ్రామ్‌పై నిషేధం సబబే

న్యూఢిల్లీ: నీట్ రీ--ఎగ్జామ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. పేపర్ లీకేజీలను నివారించేందుకు జూన్ 22 వరకు యాప్‌ను బ్యాన్ చేస్తూ కేంద్రం జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ టెలిగ్రామ్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. జస్టిస్ తేజస్ కరియా సారథ్యంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. టెలిగ్రామ్ యాప్‌లోని సాంకేతిక ఫీచర్ల ద్వారా ఆటోమేటెడ్ బాట్ అకౌంట్లను సృష్టించి, ఒకేసారి పెద్ద ఎత్తున సమాచారాన్ని బదిలీ చేసే అవకాశం ఉందన్నారు. ఒక బాట్‌ను బ్లాక్ చేస్తే, దానంతటదే మరో బాట్‌కు సమాచారం బదిలీ అయ్యే (మిర్రర్ ఛానల్) వ్యవస్థ ఇందులో ఉందని వివరించారు. 21న జరిగే నీట్ రీ--ఎగ్జామినేషన్ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ), కేంద్ర ఉన్నత విద్యా శాఖ సిఫార్సుల మేరకే తాత్కాలికంగా బ్లాక్ చేసినట్లు వివరించారు. అయితే, నీట్‌కు సంబంధించి చట్టవిరుద్ధంగా ఉన్న 900 పైగా లింకులను ఏఐ సాంకేతికత ద్వారా ఇప్పటికే తొలగించామని టెలిగ్రామ్ వాదించింది. కొందరు చేసిన తప్పులకు 15 కోట్లకు పైగా ఉన్న సాధారణ యూజర్లను శిక్షించడం వారి హక్కులను హరించడమేనని పేర్కొంది. కేవలం ఒక వర్గానికి చెందిన అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారనే కారణంతో, ఏ సంబంధం లేని 15 కోట్ల మంది సాధారణ యూజర్ల యాప్ వినియోగాన్ని ఎలా నిరోధిస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం కేంద్రాన్ని మౌఖికంగా ప్రశ్నించింది. వాదనల అనంతరం టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు జస్టిస్ తేజస్ కరియా తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటీ చట్టంలోని సెక్షన్ 69ఏ కింద ఒక సామాజిక మాధ్యమ వేదికను బ్లాక్ చేసే అధికారం కేంద్రానికి ఉందని స్పష్టం చేశారు. జరగబోయే నష్టాన్ని నివారించేందుకు కేంద్రం అనుసరించిన విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# పంటల కొనుగోళ్లపై చేతులెత్తేసిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాల వీడియోలను హరీశ్‌రావు తొలుత ప్రదర్శించారు. "పంటల కొనుగోలులో భరోసా ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం, సీఎం.. ఎందుకు? మొక్కజొన్నలు, జొన్నలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయదు. అంటే రైతు కష్టం దళారులపాలు కావాల్సిందేనా? యాప్ ద్వారా ఎకరాకు 2 యూరియా బస్తాలు మాత్రమే ఇస్తామంటే ఎలా? మిర్చి, మొక్కజొన్న, వరి రైతులు ఏం కావాలి? 33 నుంచి 7 రకాల సన్నాలకే అంటూ ప్రభుత్వం బోనస్ పరిధిని ఎందుకు తగ్గించిందో చెప్పాలి. ఇప్పటికే నారు పోసిన వారి పరిస్థితి ఏమవ్వాలి? నర్మెటలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభించడానికి వచ్చిన సీఎం.. 45 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ చేస్తామని చెప్పారు. 90 రోజులు గడిచినా కాలేదు. రుణమాఫీ, పెట్టుబడి సాయం పరిస్థితీ అంతే. ఇచ్చిన మాట ప్రకారం 5 పంట సీజన్లలో అన్నదాతలకు రూ.29,358 కోట్ల పెట్టుబడి సాయం బాకీ పడింది. జనవరి నుంచి ఇప్పటివరకు 7,600 మంది కుటుంబాలకు రైతుబీమా ఎందుకు ఆగిందో మంత్రి తుమ్మల చెప్పాలి. ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించకపోవడంతో బీమా రావడం లేదు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా వ్యవసాయమే ప్రథమ ప్రాధాన్యంగా వ్యవహరించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రాంతీయ పార్టీల్లో కమలం చిచ్చు..!

షెడ్యూల్ ప్రకారం ఒకరిద్దరు ఎంపీలు పార్టీ మారితే వారి పదవులు ఊడిపోతాయి. కానీ, మొత్తం ఎంపీలలో మూడింట రెండొంతుల మంది కలిసి విడిపోతే లేదా వేరే పార్టీలో విలీనమైతే చట్టబద్ధంగా వారిపై ఎలాంటి చర్యలు ఉండవు. ఆప్ విషయంలో రాఘవ్ చద్దా సరిగ్గా ఇదే ఫార్ములాను వాడారు. తృణమూల్ ఎంపీలదీ ఇదే ఫార్ములా వినియోగించారు. ప్రస్తుత పార్లమెంట్ నెంబర్ గేమ్ చూస్తుంటే, ఎన్డీయే కూటమి క్రమంగా రాజ్యసభలో మెజారిటీకి చేరువవుతోంది, లోక్‌సభలోనూ బలపడుతోంది. డీఎంకే, తృణమూల్, ఆప్ లాంటి బలమైన శక్తుల్ని నిర్వీర్యం చేయడంలో దాదాపు సక్సెస్ అయినట్లే.

**బీఆర్ఎస్ ఏ పక్షం..**

తెలంగాణలో బీఆర్ఎస్ బలమైన పక్షమే. కాకపోతే గత ఎన్నికల తర్వాత వరుస పరాజయాలను ఎదుర్కొంటోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మరోసారి అధికారం దక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుత జాతీయ రాజకీయాలను చూస్తుంటే ఒంటరిగా ఉనికిని చాటుకోవడం ఏ ప్రాంతీయ పార్టీకైనా అంత సులువు కాదన్నది నగ్నసత్యం. గతంలో కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ పేరిట థర్డ్ ఫ్రంట్ కోసం ప్రయత్నించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ రాజకీయం క్లియర్–కట్‌గా ఎన్డీయే వర్సెస్ ఇండీ కూటమిగా చీలిపోయింది. ఈ కారణంగా బీఆర్ఎస్ కూడా తటస్థ వైఖరి వీడి, ఏదో ఒక వైపు మొగ్గు చూపాల్సిన సమయం ఆసన్నమైందనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. ఇక్కడ చూస్తే మాజీ మంత్రి కేటీఆర్ బీజేపీ టార్గెట్‌గా విమర్శలు చేస్తున్నారు. అదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరునూ ఎండగడుతున్నారు. కానీ, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో ఏదో ఒక కూటమితో జతకట్టక తప్పని పరిస్థితి ఏర్పడవచ్చు. అప్పుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం చేస్తారన్నది అంతుచిక్కడం లేదు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

21 మంది మృతిచెందారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ చెప్పగా, నలు గురు సైనికులు మరణించినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. లెబనాన్‌లో 80 లక్ష్యాలను ఛేదించామని, 'డజన్ల కొద్దీ' హిజ్బుల్లా సభ్యులను హతమార్చామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లం ఘించాయని ఇటు హిజ్బుల్లా, అటు ఐడీఎఫ్ పరస్పర ఆరోపణలు చేశాయి. అందువల్లే దాడులు చేసినట్లు స్పష్టం చేశాయి. మరోపక్క ఈ తాజా దాడులకు లెబనాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్, ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మధ్య జరిగిన ఈ యుద్ధం.. ఇరాన్, అమెరికా మ ధ్య జరుగుతున్న ఒప్పందాన్ని అత్యంత క్లిష్టంలో పేడసింది. ఈ ఒప్పందంపై ఇజ్రాయెల్ గానీ, ఆ హిజ్బుల్లా సంస్థ గానీ సంత కం చేయలేదు. కానీ ఇది వారి పోరాటాన్ని ముగించాల్సి ఉండగా, లెబనాన్‌లోని తన ప్రయోజనాల కోసం, అలాగే తన అత్యంత ముఖ్యమైన ప్రాంతీయ మిత్రదేశం కోసం ఈ ప్రాంతంలో మళ్లీ యుద్ధాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ సంకేతాలు ఇచ్చింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటియే నగరానికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో ట్యాంకర్‌పై జరిగిన దాడిలో లెఫ్టినెంట్ కల్నల్‌తో సహా తమ నలుగురు సైనికులు మరణించారని, శుక్రవారం కూడా దాడులు కొనసాగుతున్నాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఒక పేలుడు డ్రోన్ దాడిలో మరో ఐదుగురు గాయపడ్డారని కూడా తెలిపింది. ఆ తర్వాత, నబాటియే, ఇతర ప్రాంతాలలో ఉన్న హిజ్బుల్లా మౌలిక సదుపాయాల స్థావరాలపై ఇజ్రాయెల్ పలు దాడులు చేసింది. ఈ మిలిటెంట్ గ్రూప్ బహిరంగ కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడిందని ఆరోపించింది. తరువాత, తూర్పు లెబనాన్‌లోని బెకా లోయలో కూడా లక్ష్యాలపై దాడి చేసినట్లు ఐడీఎఫ్ సైన్యం తెలిపింది. ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్ సైన్యం) లెబనాన్‌లోని భద్రతా మండలం లోపల, వెలుపల ఉన్న నబాటియే ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లోని ఇతర ప్రాంతాలలో 80కి పైగా కమాండ్ సెంటర్లు, ఉగ్రవాదులు, ప్రయోగ స్థానాలు, అదనపు ఉగ్రవాద మౌలిక సదుపాయాల స్థావరాలపై దాడి చేశామని తెలిపింది. అంతేకాకుండా, ఈ దాడుల సమయంలో కమాండ్ సెంటర్లలో పనిచేస్తున్న డజన్ల కొద్దీ హిజ్బుల్లా ఉగ్రవాదులు హతమయ్యారని పేర్కొంది. ఈ దాడులకు హిజ్బుల్లా నుంచి చాలా భారీ మూల్యం వసూలు చేస్తుంది' అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయెల్ వెనక్కి తగ్గాలని ఇరాన్ పట్టుబట్టగా, 'ఇజ్రాయెల్ భద్రతా అవసరాలు కోరినంత కాలం' తమ బలగాలు దక్షిణ లెబనాన్‌లో 'భద్రతా మండలం'లోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ట్యాంకులను లక్ష్యంగా చేసుకున్నట్లు హిజ్బుల్లా అంగీకరించింది. కాల్పుల విరమణను ఇజ్రాయెల్ స్వయంగా ఉల్లంఘించిందని, దానికి ప్రతిస్పందనగానే తమ దాడులు జరిగాయని పేర్కొంది. నబాతియే నగరాన్ని పర్యవేక్షించే వ్యూహాత్మక ప్రదేశమైన అలీ అల్–తాహెర్ కొండ ఉత్తర భాగానికి చేరుకోవడానికి ఇజ్రాయెల్ దళాలు ప్రయత్నించిన తర్వాత ఈ దాడులు జరిగాయని ఆ నివేదిక పేర్కొంది. ఆ ప్రదేశాన్ని ఇజ్రాయెల్ సైనికులు స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడుల కారణంగా చాలా మంది తమ గ్రామాలను విడిచి పారిపోయారు. టైర్ నగరం భీకర దాడులతో మార్మోగింది. ఈ పోరాటం కొత్తగా కుదిరిన ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేసే ప్రమాదం ఉంది.

# దేశాన్ని ఏలే పాలకులు కావాలి

## గురుకులాల నుంచి 100 మంది అంబేడ్కర్లు రావాలి

- ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పన బాధ్యత నాదే
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి 119 సమీకృత గురుకులాలు ప్రారంభిస్తాం
- ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు సాధించే బాధ్యత తెలంగాణ యువతదే
- యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: 'గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, గ్రూప్ అధికారుులుగానే కాకుండా దేశాన్ని ఏలే పాలకులుగా ఎదగాలి. ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి 100 మంది అంబేడ్కర్‌లు తయారు కావాలి. మీరంతా (విద్యార్థులు) తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలిం. దేశాన్ని నడిపించే శక్తిగా ఎదగాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో విద్య, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రవ్యాప్తంగా 27.50 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి అన్న--అక్క మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. అలాగే సుమారు రూ.150 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడామౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్ స్కూళ్ల కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటే అద్భుత ఉదాహరణ అన్నారు.

**విధ్వంసం నుంచి వికాసం వైపు..**

'అరవై ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని ప్రజాప్రభుత్వం సంపూర్ణంగా విశ్వశిస్తోంది. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బడుల మూసివేతతో విధ్వంసమైన విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపించాలని నిర్ణయించింది. అందుకే బడ్జెట్లో విద్య కోసం 8.5 శాతం నిధులు కేటాయించాం. విద్యాభివృద్ధికి రూ. 26,600 కోట్లు కేటాయించాం. దీన్ని ఖర్చుగా కాకుండా ఌభవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావిస్తున్నాం. మేం అధికారంలోకి రాగానే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాం.' అని సీఎం రేవంత్ వివరించారు.

**విద్యా వ్యవస్థ ప్రక్షాళన కోసమే..**

'విద్యా శాఖకు మంత్రి లేడంటూ కొందరు మాట్లాడుతున్నారు. పదేళ్లు వాళ్లు చేసిన విధ్వంసంతో వందేళ్ల నష్టం జరిగింది. అందుకే విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పేదలకు విద్య అందించాలని విద్యా శాఖను నా దగ్గరే పెట్టుకున్నా. ప్రీ ప్రైమరీ విధానం తీసుకొచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నాం. కుల వ్యవస్థను రూపుమాపాలనే లక్ష్యంతో సమీకృత గురుకులాలను తీసుకొస్తున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరు చేశాం. వచ్చే విద్యా సంవత్సరంలో 119 పాఠశాలలను ప్రారంభిస్తాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌తో దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలుపుతాం. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. బంగారు పతకాలు సాధించే బాధ్యతను రాష్ట్ర విద్యార్థులపై పెడుతున్నాం' అని సీఎం రేవంత్ చెప్పారు.

**బ్లూకాలర్ ఉద్యోగాల కల్పనపై దృష్టిపెట్టాం**

'ఏఐ తుపానుతో కోట్లాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అందుకే బ్లూ కాలర్ ఉద్యోగాల కల్పన వైపు దృష్టి సారించాం. యువతకు నైపుణ్యాన్ని అందిస్తున్నాం. ఆంగ్లంతోపాటు జర్మన్, జపానీస్ భాషలను నేర్పిస్తున్నాం. ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం. స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విద్యార్థుల్లో నైపుణ్యాలకు పదునుపెట్టి గొప్ప వాళ్లుగా తీర్చిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. రేపటి భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. మన తలరాతను మార్చేది చదువొక్కటే. మీరంతా శ్రద్ధతో చదవండి. మీకేం కావాలో ఇచ్చే బాధ్యత మీ అన్నగా నేను తీసుకుంటా' అని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**డ్రగ్స్‌రహిత తెలంగాణ లక్ష్యం: గవర్నర్**

తెలంగాణను మాదకద్రవ్యాల రహితంగా మార్చడమే తన లక్ష్యమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పారు. గతంలో హిమాచల్ గవర్నర్‌గా పనిచేసిన తాను ఆ రాష్ట్రాన్ని డ్రగ్స్‌రహితంగా తయారు చేసినట్లు గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలనపై ఇంటి నుంచే విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం కూడా నషా ముక్త్ భారత్ కోసం కృషి చేస్తోందన్నారు. మంచిపని చేసే ప్రభుత్వానికి మద్దతు ఉంటుందని.. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తానన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగితే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.

**విద్యార్థుల ఆత్మగౌరవానికి ప్రతీక: సీఎం భట్టి**

రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆత్మగౌరవానికి యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ ప్రతీక అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రజాప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్‌లో బూట్లు, యూనిఫారాలు, పుస్తకాలు, బెడ్‌షీట్స్ వంటి వస్తువులను అత్యంత నాణ్యతతో సేకరించినట్లు వివరించారు. 27 లక్షల మంది విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ ఒక తండ్రిలా బాధ్యత తీసుకొని ఈ కిట్లను అందిస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం భారీ సంస్కరణలు చేపడుతుంటే ప్రతిపక్ష నాయకులు అర్థంలేని విమర్శలు చేస్తున్నారని.. అభివృద్ధి చెందుతున్న తెలంగాణ, ప్రపంచంతో పోటీ పడుతున్న విద్యార్థులను చూసి ఓర్వడం లేదని విమర్శించారు.

**వాట్సాప్ ద్వారా 18 లక్షల మంది విద్యా సమాచారం**

రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మందికిపైగా విద్యార్థుల పాఠశాల విద్యా సమాచారాన్ని నేరుగా తల్లిదండ్రుల వాట్సాప్‌కు పంపే సేవలను గవర్నర్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఎల్బీ స్టేడియంలో ప్రారంభించారు. రాష్ట్ర పక్షి పాలపిట్టను డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేశారు. పాలపిట్ట యానిమేషన్ వీడియోల ద్వారా ముఖ్యమైన సమాచారం, అవగాహన సందేశాలు, వీడియోలు వాట్సాప్‌లో పంపిస్తారు. విద్యా పురోగతి, పరీక్షల సమాచారం, విద్యా సామగ్రి పంపిణీ, స్కాలర్‌షిప్స్, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాల వంటి అంశాలపై సకాలంలో సమాచారం అందుబాటులోకి రానుంది. విద్యారంగంలో సాంకేతికత వినియోగాన్ని విస్తరించి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, తల్లిదండ్రులతో ప్రభుత్వ అనుసంధానాన్ని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ తెలిపారు.

# రాష్ట్రంలో మాఫియా పాలన!

## మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూన్ 19 : 'రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదు, మాఫియా పాలన. ఎవరిని కదిలించినా ఇదే చెబుతుండ్రు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అరాచక పాలనపై ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే అని కేటీఆర్ ధీమా వ్యక్త చేశారు. శుక్రవారం మల్కాజిగిరిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. జిల్లాలతో పాటు హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని.. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సైబరాబాద్, మల్కాజిగిరిపై బీఆర్ఎస్ జెండా రెపరెపలాడటం ఖాయమని పేర్కొన్నారు. తెలంగాణకు మళ్లీ మంచిరోజులు రావాలన్నా, హైదరాబాద్‌లో అభివృద్ధి పరుగులు పెట్టాలన్న బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల పాటు అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగిందని కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు వేసవి వచ్చిందంటే హైదరాబాద్ నగర ప్రజలు కరెంట్ కష్టాలతో అల్లాడిపోయే వారని గుర్తుచేశారు. అపార్ట్ మెంట్లు, దుకాణాల వద్ద జనరేటర్ల మోత మోగేదని, ప్రజల జేబులు ఖాళీ అయ్యేవని పేర్కొన్నారు. పరిశ్రమలకు మూడు రోజులు పవర్ హాలిడే ప్రకటిస్తే, ఇందిరాపార్క్ వద్ద ధర్నాలు చేసే దుస్థితి ఉండేదని స్పష్టం చేశారు. తాగునీటికి సైతం తండ్లాట ఉండేదని.. ఖైరతాబాద్‌లోని జలమండలి నిత్యం ఖాళీ బిందెలతో ధర్నాలు, నిరసనలు హోరెత్తేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే ఆరు దశాబ్దాల కరెంట్ సమస్యను శాశ్వతంగా తీర్చారని, రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి వ్యవసాయానికి, గృహ అవసరాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించారని, హైదరాబాద్ నగరవాసుల తాగునీటి కష్టాలను తీర్చారని వెల్లడించారు. సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించామని, రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000కు పెంచామని, ఒక్క హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించామని తెలిపారు. అందులో మల్కాజి గిరిలోనే 3,500 డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చుకున్నామని చెప్పారు. 15 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు అందించి ఆదుకున్న మేనమామ కేసీఆర్ అని వెల్లడించారు.

**కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ఆగమాగం**

ట్రెయిలర్ చూస్తేనే సినిమా హిట్టో, ఫట్టో చెప్పే రోజులివని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సగం సినిమా అట్టర్ ప్లాప్ అయ్యిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ అసమర్థ పాలనను చూసి తిట్టుకోని రోజు లేదని స్పష్టంచేశారు.30 నెలల్లో ఆగం చేసిందని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ నాడు పెద్దపెద్ద మాటలు చెప్పాడని.. తులం బంగారం ఇస్తాం, రైతుభరోసా 15 వేలు చేస్తాం, పెన్షన్‌ను డబుల్ చేస్తామని హామీ లిచ్చారని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ల పేరిట చేసిన మోసం.. రెండున్నరేళ్ల పాలనలో బట్టబయలైందని మండిపడ్డారు. గ్యారెంటీ కార్డును భద్రంగా పెట్టుకోవాలని చెప్పిన డిప్యూటీ సీఎం మాటలు నీటి మూటలయ్యాయన్నారు. గ్యారెంటీల సంగతి ఏమైందని సీఎంను ప్రశ్నిస్తే, గుడ్లు పీకి గోటీలు ఆడతా, పేగులు మెడలో వేసుకుంటా అని తిట్ల పురాణం అందు కుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అప్పుచేసిన ప్రతిపైసాతో దశాబ్దాల పాటు తెలంగాణను పట్టి పీడించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారని అన్నారు. కరెంట్ కష్టాలు తీర్చడంతోపాటు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు. 33 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, జిల్లాకో మెడికల్ కాలేజీ నిర్మించారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆరు దశాబ్దాల్లో ఒక్కటంటే ఒక్క కొత్త ఆసుపత్రి నిర్మించలేదని, కేసీఆర్ హయాంలో హైదరాబాద్ నలుమూలలా కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నే స్థాయిలో టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం జరిగిందని కేటీఆర్ తెలిపారు. నాడు కేసీఆర్ శ్రీకారం చుట్టిన సనత్‌నగర్, అల్వాల్‌టిమ్స్ ఆసుపత్రులే ఇందుకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన నిర్మాణాలకు రిబ్బన్ కటింగ్ చేసేందుకు మాత్రమే ముఖ్యమంత్రి కత్తెర పట్టుకుని తిరుగుతున్నారని దుయ్యబట్టారు.

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

మల్కాజిగిరిలో ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, గతంలో పార్టీ కార్యకర్తలను ముట్టుకుంటే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా అండగా నిలబడ్డామని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. అరాచక పాలనకు చరమగీతం పాడే దాకా కలిసికట్టుగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఎస్ఐఆర్‌లో అర్హులైన ఓటర్లను తొలగించకుండా బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని కేటీఆర్ కోరారు. 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. మల్కాజిగిరిలో 480 బూత్ లెవెల్ ఏజెంట్లు ఈ బాధ్యత తీసుకోవాలని స్పష్టంచేశారు. సభ్యత్వ నమోదును డిజిటల్ రూపంలో చేపట్టేందుకు మెంబర్‌షిప్ యాప్‌ను తీసుకు వస్తున్నామని తెలిపారు. ఇంటింటికి వెళ్లి అత్యంత సులభంగా సభ్యత్వ నమోదు చేయించేలా యాప్‌ను రూపొందించాం పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదును చేసేందుకు ప్రతి కార్యకర్తల నడుం బిగించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ పరిధిలోనే జీవో 58, 59 కింద రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలిచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రికి పేదల ఇండ్లు కూల్చుడు తప్ప, నిర్మాణాలు చేతకావని కేటీఆర్ మండిపడ్డారు. రెండున్నరేళ్లలో రేవంత్ ఒక్క ఇటుక పేర్చకుండా రూ.4లక్షల కోట్ల అప్పు చేశారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరిట పేదల గుడిసెలు, ఇండ్లు కూల్చి వారిని రోడ్డున పడేసిన దుర్మార్గపు పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రైతుబంధు పోయిందని, రాహుల్‌బంధు మాత్రం యదేచ్ఛగా సాగుతోందని కేటీఆర్ మండిపడ్డారు. రైతులు కష్టపడి పండించిన పంటను కొనే దిక్కులేక అవే ధాన్యం కుప్పలపై ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి.. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు బాకీపడ్డ రూ.75 వేలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రతిష్ఠ మండల పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, కీసర,మేడ్చల్ జిల్లా) జూన్ 19**

మేడ్చల్ జిల్లా, మేడ్చల్ నియోజకవర్గం, కీసర మండలం, కీసర మండలం రాంపల్లి దాయర గ్రామంలోని వేంకుల గుట్టపై స్వయంభువుగా వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ హేమాద్రి వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రతిష్ఠ మండల పూజా మహోత్సవంలో శుక్రవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మల్లారెడ్డికి ఆలయ అర్చకులు, నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, రైతుల సంక్షేమం మరియు సమాజంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన మనిషికి మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. హేమాద్రి వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులకు విశ్వాస కేంద్రంగా నిలుస్తోందని, ఇలాంటి ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతిష్ఠ మండల పూజల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు, వేదపారాయణాలు, ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## వేములవాడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి, దుర్గమ్మ, పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల పండుగ

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 19**

వేములవాడ పట్టణంలోని పెద్దమ్మతల్లి, దుర్గమ్మ, పోచమ్మ తల్లి దేవాలయాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను తలపై మోసుకుని ఊరేగింపుగా దేవాలయాలకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు. పండుగ సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేక పూజలు, హారతులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. డప్పు చప్పుళ్లు, బాజా భజంత్రీల నడుమ భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజ ఐక్యత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కార్యక్రమానికి హాజరైన రాజకీయ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు, యువజన నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చివరగా అమ్మవారికి మహా మంగళహారతి నిర్వహించి, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తుల జైజై ధ్వానాలతో దేవాలయ పరిసరాలు మార్మోగాయి. పాల్గొన్నవారు. ముదిరాజ్ సంఘం జిల్లా, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళా భక్తులు, యువకులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేదలకు అన్నదానం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు బైంసా) జూన్ 19**

ఈరోజు నిర్మల్ జిల్లా బైంసా పట్టణం లోని ఫుడ్ బ్యాంక్ బైంసా ఆధ్వర్యంలో బైంసా చుట్టుపక్కల ప్రాంతాలలో గల నిరుపేదలకు, ఇటుకబట్టిలలోని నిరుపేద కార్మికులకు దాదాపు 120 మందికి ఫుడ్ బ్యాంక్ బైంసా వ్యవస్థాపకులు యం ఆంజనేయులు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చడం జరిగింది.ఆహారాన్ని వృధా చేయకండి.ఈసందర్భంగా మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు మాట్లాడుతూ పెళ్ళిళలో,ఇతర ఫంక్షన్లలలో మిగిలిన ఆహారాన్ని వృదాచేయవద్దని తినడానికి ఆహారం దొరకక ఎందరో నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ మరణిస్తున్నారని.. దయచేసి మీ మీ ఫంక్షన్లలో ఆహారం మిగిలిపోతే మాకు 9912267973 నంబర్ కు సమాచారం ఇవ్వగలరని కోరడం జరిగింది.



## ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..

**కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 19**

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గ్రామంలో రేవేళ్ల లావణ్య శ్రీధర్ దంపతులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన మంత్రి అడ్లూరి రాహుల్ గాంధీ గారికి శుభాకాంక్షలు తెలిపారు.



## కంది రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ముదిగంటి

**బీర్పూర్ జూన్ 19(ప్రజా తీర్పు )**

బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కంది రమేష్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి వారి వెంట చీటీ శేఖర్ రావు,రమేష్, భూమేష్, సతీష్, తదితరులు ఉన్నారు...



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజాతీర్పు బైంసా) జూన్ 19**

నిర్మల్ జిల్లా బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పేదల నాయకుడు,ప్రజల మనిషి,ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం కొట్లాడే వ్యక్తి గౌరవనీయులు రాహుల్ గాంధీ,జన్మదిన వేడుకలు మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆదేశానుసారం మరియు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు గౌరవనీయులు వెడ్మ భోజ్జు పటేల్ ఆదేశాను సారం,మాజీ శాసనసభ్యులు గాడ్డిగారివిఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తూర్పాటి వెంకటేష్, ఏం సి వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి ఉత్తమ్ భలే రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఖాదీర్, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మార్కెట్ డైరెక్టర్ భూమన్న,మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిదాస్, సాయినాథ్,ధర్మేందర్, మౌలాఖాన్,పెద్ద నర్సయ్య, హన్మాండ్లు, లచ్చారామ్, ప్రసాద్ సళ్ళ రాజన్న,నాగేష్, నాగప్ప మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 19.**

వెనకబడ్డ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఓల్డ్ హై స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసి పదవ తరగతి లో విద్యార్థులతో కూర్చొని ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులను పుస్తక పఠనం చేయించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య లో ఈ రోజు హాజరు అడిగి తెలుసుకొని, 100% హాజరు పైన దృష్టి పెట్టాలని సూచించారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధు తహసిల్దార్ రామ్మోహన్ మండల విద్యాధికారి చంద్రకళ అకాడమిక్ మానేటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## మల్లేపల్లిలో బెల్ట్ షాపులు మూసివేయాలని ఆర్డీఓకు వినతిపత్రం..

మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ-రవి

**మంథని, జూన్-19 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామంలో బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ-రవి ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యానికి బానిసలవుతోందని, కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. బెల్ట్ షాపుల వల్ల గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మద్యం నియంత్రణ కోసం చర్యలు చేపడుతున్నప్పటికీ గ్రామాల్లో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లేపల్లి గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఉన్న అన్ని బెల్ట్ షాపులను గుర్తించి వెంటనే మూసివేయాలని, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను కోరారు. గ్రామ యువత భవిష్యత్తు, కుటుంబాల శ్రేయస్సు కోసం సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపుల నిర్మూలనకు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పానీ పూరి చిరు వ్యాపారులకు నోటీసులు..!

**ఎల్లారెడ్డి పేట జూన్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి**



జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలంలోని పానీ పూరి విక్రేతలకు ఎంపీఓ గౌరీశంకర్, స్థానిక పంచాయతీ కార్యదర్శులు నోటీసులు జారీ చేశారు. తంగళ్లపల్లి మండలంలో ఇటీవల చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా పానీ పూరి విక్రయాలను 15 రోజుల పాటు నిలిపివేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో మండలంలోని పానీ పూరి చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రాంతంలో జరిగిన ఘటన కారణంగా అన్ని ప్రాంతాల వ్యాపారులపై ఆంక్షలు విధించడం సరైన విధానం కాదని వారు వాపోతున్నారు. "ఒక్కరు తప్పు చేస్తే అందరికీ శిక్ష వేయడం న్యాయమా?" అంటూ పలువురు వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. తమ జీవనోపాధి పూర్తిగా ఈ వ్యాపారంపైనే ఆధారపడి ఉందని, 15 రోజుల పాటు వ్యాపారం నిలిపివేయడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రత ప్రమాణాలు పాటించే వ్యాపారులకు అవకాశం కల్పించాలని, నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని వారు అధికారులను కోరుతున్నారు. అయితే ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొంటున్నారు. పరిస్థితిని సమీక్షించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, ఘట్‌కేసర్,మేడ్చల్ జిల్లా) జూన్ 19**

మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని చౌదరిగూడ ఓ యు కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఎంపీ నిధుల ద్వారా మంజూరైన రెండు సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించడమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ చొరవతో కేంద్ర నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తూ కాలనీల రూపురేఖలు మార్చే పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని, సిమెంట్ రోడ్ల నిర్మాణంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి కావాలని అధికారులను కోరారు. ఎంపీ నిధులతో రోడ్ల నిర్మాణం ప్రారంభం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్లు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు కాలనీ అభివృద్ధికి మరింత ఊతమిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు వెంకటేష్ పటేల్, బీజేపీ నాయకులు రమేష్ నాయుడు, జగదీష్ గౌడ్, నవీన్, గుండె నరేష్, సతీష్, కాలనీ అసోసియేషన్ సభ్యుడు వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



( గుండేటి రాజు ప్రజాతీర్పు
జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 19.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాలలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమ్మిళ్ల వాణి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య మాట్లాడుతూ, దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ, సామాన్యుల పక్షాన నిలబడే నాయకత్వం ఆయనదేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్త మోహన్, బండ శంకర్, దోమల రాజ్ కుమార్, ముఖేష్ కన్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 19

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంటా ఏరియాలో కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్ భాయ్ ఆధ్వర్యంలో కట్ చేసి బాణసంచా కాల్చి పండ్ల పంచడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రంథాలయ చైర్మన్ తుంగల మల్లేష్,మాజీ ఎంపిటిసి వెంకటలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ దుర్గం సోని,కాంగ్రెస్ పార్టీ చుంచు వెంకటలక్ష్మి,యూత్ కాంగ్రెస్ సాయి కిరణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి లక్ష్మణ్,అచ్చ శివ,జిల్లా సెక్రెటరీ ఫ్రూట్స్ వైస్ ప్రెసిడెంట్ ఫైన్ గోపి,పెద్ది శ్రీను,యాకూబ్ మీర్జా మెహబూబ్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది



## అడా ప్రాజెక్టును సందర్శించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 19

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు,గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టును సందర్శించి, ఆసిఫాబాద్ జిల్లా మిషన్ భగీరథ ఎస్సీ డీఈ, ఈ ఈ, సంబంధిత అధికారులను కలిసి బెల్లంపల్లి పట్టణంలో నెలకొంటున్న నీటి ఎద్దడి సమస్యను గురించి వివరించి సమస్య పరిష్కరించాలని కోరిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దావ స్వాతి-రమేష్ బాబు, మరియు తోటి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణానికి అడా ప్రాజెక్టు నుంచి ప్రతిరోజు నీరు సరఫరా అవ్వాల్సి ఉండగా, ప్రతి 10 రోజులకు ఒకసారి మాత్రమే నీటి సరఫరా చేస్తుండడంతో పట్టణ ప్రజలు నీటి ఎద్దడికి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి బెల్లంపల్లి పట్టణంలో నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికై ప్రతిరోజు 6 ఎం.ఎల్.డి నీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది.. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఆసిఫాబాద్ మిషన్ భగీరథ అధికారులు 4 నుంచి 5 ఎం.ఎల్.డి లకు తగ్గకుండా బెల్లంపల్లి పట్టణానికి ప్రతిరోజు నీరు సరఫరా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు...




## పార్కులను పరిరక్షించేందాం - ఏనుగు సుదర్శన్ రెడ్డి సూచన

(వినోద్, ప్రజా తీర్పు, ఘట్‌కేసర్, మేడ్చల్ జిల్లా )జూన్ 19

మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పార్కు స్థలాలపై జరుగుతున్న ఆక్రమణల అంశాన్ని తీవ్రంగా పరిగణించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి కాలనీ ప్రతినిధులతో కలిసి శుక్రవారం సంబంధిత ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. స్థానిక కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆహ్వానం మేరకు పార్కు స్థలాలను సందర్శించిన ఆయన, కాలనీవాసుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పార్కులకు కేటాయించిన స్థలాలపై కొందరు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్ తరాల కోసం పార్కు స్థలాలను పరిరక్షించడం అత్యంత అవసరమని అన్నారు. పిల్లలు, యువత, వృద్ధులకు ఉపయోగపడే పార్కులు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పార్కు స్థలాలను స్పష్టంగా గుర్తించే విధంగా శాశ్వత నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో భద్రత కోసం తగినంత వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పార్కుల చుట్టూ నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి అక్రమ ఆక్రమణలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆస్తులను కాపాడటం అధికారుల బాధ్యత అని, కాలనీవాసుల హక్కులను పరిరక్షించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు కేటాయించిన పార్కు స్థలాలను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ కాలనీ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేష్ పటేల్, బీజేపీ నాయకులు జగదీష్ గౌడ్, సతీష్ కుమార్, వివిధ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాలనీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

– ఏఈ బండి సమ్మయ్య

( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 19:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట, గుళ్ళకోట విద్యుత్ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరా ఉ.9 నుండి మ. 12.30 వరకు నిలిపివేయబడునని మండల విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. గుళ్ళకోట,చర్లపల్లి, కొండాపూర్, కొత్తపేట, పద్కల్, అంబారిపేట గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 19



విద్యావ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, భోజనశాలల నిర్మాణ పనులను చేపట్టి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, విద్యాలయాలలో అధిక మొత్తంలో అడ్మిషన్లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. నాణ్యమైన విద్య అందించడంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యారంగంతో పాటు వైద్య రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మాతా శిశు ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతుల కల్పనే లక్ష్యం

- దిలవార్‌పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం
- మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 19(ప్రజాతీర్పు ):

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగ్గా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం దిలవార్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించి, పాఠశాల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పలు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి వారి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి విషయాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిల్వ ఉంచిన కూరగాయలు, వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. సరుకులు వచ్చిన వెంటనే వాటి నాణ్యతను పరిశీలించి, నాణ్యమైన సరుకులను మాత్రమేవినియోగించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల ప్రత్యేక అధికారి (డిఆర్ఓ) రాథోడ్ రమేష్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 19(ప్రజాతీర్పు ):

భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, జిల్లాల్లో భూధార్ సర్వే చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సర్వేయర్లను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, అలాగే భూభారతి దరఖాస్తులను నిర్ణీత 60 రోజుల గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, భూధార్ సర్వే నిర్వహణకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, సాదాబైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహమూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

రామగిరి, జూన్-19 (ప్రజాతీర్పు)

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ, వేణుగోపాల్, ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం కొనసాగింది. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



# అగ్రహారం అంగడి కేంద్రంలో అక్షరాభ్యాసం

## గర్భిణీలు ,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పోషకాహారం గురించి వివరణ

**ఎల్లారెడ్డిపేట , జూన్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి**

ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని సర్పంచ్ మామిళ్ళ కిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వనిత సర్పంచ్ మామిండ్ల కిషన్, ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు మెంబర్స్, అంగన్వాడి టీచర్ పద్మ, గర్భిణీలు బాలింతలు అంగన్వాడి విద్యార్థి విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం గురించి వివరించడం జరిగింది. అలాగే బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ విద్యార్థులను అంగన్వాడికి పంపించాలని గ్రామస్తులను కోరడం జరిగింది వారు కూడా మన గ్రామంలో 95% విద్యార్థి, విద్యార్థినిలు ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడీలో చదువుతున్నట్లు చెప్పడం జరిగింది ఇది హర్షినియమైన అంశమైంది.



# మండల పశువైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు

## నూతన పశు విద్యాధికారి స్వాగతం పలికిన నేతలు

**(జంగ మహేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి, ధర్మారం )జూన్ 19**

ధర్మారం మండల కేంద్రంలో గత ఎనిమిది సంవత్సరాలుగా మండల ప్రజలకు సుపరిచితులైన మండల పశువైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్ బదిలీలో భాగంగా కరీంనగర్ జిల్లాకు బదిలీ కాగా ధర్మారం మండలంలోని ప్రాథమిక గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షులు శాలువాతో సత్కరించి వారికి వీడ్కోలు పలికారు అనంతరం డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండలంలో పశువైద్యాధికారిగా ఇన్ని రోజులు సేవలందించి నందుగాను చాలా సంతోషంగా ఉందన్నారు ఇక్కడ ప్రజలు అన్ని విధాలుగా సహకరించారని వారు పేర్కొన్నారు

**నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జంగిలి అనిల్**

ధర్మారం మండలం పశువైద్యాధికారిగా పత్తిపాక డాక్టర్ అనిల్ కుమార్ ను ధర్మారం మండల పశువైద్యాధికారి గా ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మండల గొర్రె కాపరుల సహకార సంఘం అధ్యక్షులు జంగ మహేందర్ వారికి శాలువా కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ధర్మారం మండల సహకార సంఘాల పోరం మండల అధ్యక్షులు జంగ మహేందర్ పోరం మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరు అధ్యక్షులు పొట్టల హనుమంత్ మండల ఉపాధ్యక్షుడు గోపాలరావుపేట అధ్యక్షుడు మేశీడే మహేందర్ ధర్మారం ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీ తొలి సెమిస్టర్ ఫలితాల్లో రామకృష్ణ కళాశాల విద్యార్థుల సత్తా

**కోరుట్ల జూన్ 19 (ప్రజాతీర్పు)**




శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కోరుట్లలోని రామకృష్ణ డిగ్రీ ౘ పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారు. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో జాల మేఘన 7.18 జీపీఏతో ప్రథమ స్థానంలో నిలవగా, తోట మాధవి 7.14 జీపీఏ, బబ్బిలి మాధురి 7.02 జీపీఏ, సాజన 7.01 జీపీఏ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా ఎం.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో తయ్యబా ఫిర్దౌస్ 7.07 జీపీఏ, శనిగారపు కావ్య 7.03 జీపీఏ సాధించి యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు నమోదు చేశారు. విద్యార్థులు సాధించిన ఈ విజయంపై కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థులు వరుసగా విశిష్ట ఫలితాలు సాధించడం సంస్థ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది

# పైడిమడుగు ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**కోరుట్ల జూన్ 19 (ప్రజాతీర్పు)**



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్య సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమేష్, ఉప సర్పంచ్ సుజాత శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశారాణి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు కొత్త పుస్తకాలు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# పోలీసు స్టేషన్లకు నూతన పరికరాలను అందజేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 19(ప్రజాతీర్పు ):**




జిల్లా పోలీసు శాఖను మరింత సాంకేతికంగా బలోపేతం చేయడం, ప్రజలకువేగవంతమైన,సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో శుక్రవారం నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు నూతన సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లకు బార్‌కోడ్ స్కానర్లు, లేబుల్ ప్రింటర్లు, సింగిల్ డిజిట్ స్కానర్లు, ఫింగర్ ప్రింట్ బ్యూరో సిస్టమ్స్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు, ప్రింటర్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో కేసుల సంఖ్య పెరగడం, కంప్యూటర్లు, ట్యాబ్‌ల సాంకేతిక సమస్యల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈ పరికరాలు ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా కోర్టు కేసుల వివరాలను వేగవంతంగా నమోదు చేయడం, కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు సమన్వయ అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా న్యాయ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీటి సహకారం అందనుంది.

**పరికరాల ప్రాధాన్యత**

**వేలిముద్ర (ఫింగర్ ప్రింట్) స్కానర్లు**

వ్యక్తుల గుర్తింపును ధృవీకరించడం, నేర చరిత్రను గుర్తించడం, అనుమానితుల వివరాలను తక్షణమే సేకరించడం మరియు పెండింగ్ కేసుల ఛేదనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

**సింగిల్ డిజిట్ స్కానర్లు**

పోర్టబుల్ బయోమెట్రిక్ పరికరాలైన ఇవి వ్యక్తుల గుర్తింపును క్షణాల్లో ధృవీకరించడంతో పాటు కేంద్రీకృత డేటాబేస్‌లతో సరిపోల్చి నేర చరిత్రను తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి.

**బార్‌కోడ్ స్కానర్లు**

ముద్రించిన బార్‌కోడ్‌లను డిజిటల్ సమాచారంగా మార్చి రికార్డుల నిర్వహణ, సాక్ష్యాల ట్రాకింగ్ మరియు ఇతర పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేస్తాయి.

**లేబుల్ ప్రింటర్లు**

కేసు ఫైళ్లు, సాక్ష్యాధారాలు మరియు ఇతర రికార్డులను ఖచ్చితంగా గుర్తించి నిర్వహించడంలో కీలకంగా ఉపయోగపడతాయి. తెలంగాణ పోలీస్ శాఖలో సాక్ష్యాల భద్రత, రికార్డుల నిర్వహణలో ఇవి ముఖ్యమైన సాధనాలుగా పని చేయనున్నాయి. జిల్లా పోలీస్ శాఖను మరింత సాంకేతికంగా బలోపేతం చేసి, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పరికరాలను అందజేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తో పాటు ఏఓ యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి,సమ్మయ్య, ఆర్.ఐ (అడ్మిన్) రామ్ నిరంజన్ రావ్ ,ఎస్సైలు జీ.లింబాద్రి , శ్రీకాంత్, రవీందర్ , గణేష్ , గోపి, శ్రావణి, హన్మండ్లు , డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపేట మండలంలో జోరుగా కల్తీ తినుబండారాల విక్రయాలు..!

- ఫుడ్ సేఫ్టీ, లేబర్ లైసెన్సులు లేకుండానే వ్యాపారాలు..!
- నిమ్మకు నీరెత్తిన అధికారుల తీరు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

**ఎల్లారెడ్డి పేట జూన్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి**

ఎల్లారెడ్డిపేట మండలంలో కల్తీ తినుబండారాల విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాలు, ప్రధాన కూడళ్లలో విక్రయిస్తున్న తినుబండారాల తయారీ, నిల్వ, విక్రయ విధానాలపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, లేబర్ లైసెన్స్ వంటి కనీస అనుమతులు లేకుండానే కొందరు వ్యాపారులు దర్జాగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నాణ్యత లేని నూనెలు, గడువు ముగిసిన పదార్థాలు, పరిశుభ్రత లేని వాతావరణంలో తయారవుతున్న ఆహార పదార్థాలు ప్రజలకు విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఎల్లారెడ్డిపేట మండలంలో మాత్రం తనిఖీలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్తీ ఆహార విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార విక్రయదారులపై వెంటనే దాడులు నిర్వహించి, లైసెన్సులు లేని దుకాణాలను సీజ్ చేయాలని, నాసిరకం ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు చేపడతారా? లేక మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.



# ప్రశ్నించే యువశక్తే దేశానికి బలం

- రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు
- యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్

**జమ్మికుంట జూన్ 19 ప్రజాతీర్పు**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ మరియు మండల ఆధ్వర్యంలో, జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ; భారత రాజ్యాంగ పరిరక్షకుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీకి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా, రాహుల్ గాంధీ ఈ దేశ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం మరియు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటం యావత్ దేశానికి స్ఫూర్తిదాయకమని, ప్రజా నాయకునిగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 'భారత్ జోడో యాత్ర ' ద్వారా దేశంలో ఐక్యత, సామరస్యం, ప్రేమ సందేశాన్ని లక్షలాది మంది ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారతదేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలపై పార్లమెంటులో, ప్రజాక్షేత్రంలో ఆయన గళమెత్తుతూ, యువత, రైతులు, మహిళల ఆకాంక్షలకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తున్నారనీ, దేశ సమగ్రతను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతున్న రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కుటుంబం, ప్రతి కార్యకర్త సైనికుడిలా వార్డు స్థాయి, గ్రామస్థాయిలో ప్రజలందరికీ అండగా నిలవాలని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి కార్యకర్త కంకణబద్ధులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు వీరమనేని పరుశురాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, దొడ్డే సంధ్య, కార్యదర్శి సజ్జు, హుజురాబాద్ ప్రధాన కార్యదర్శి రొమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 19**



ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, మూత్రశాల నిర్మాణ పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంగిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన మూత్రశాల నిర్మాణాన్ని కొందరు కూల్చి వేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, మెనూ పరిశీలించి మూత్రశాలల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొనసాగుతున్న వసతి గృహ అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వంటశాలలో శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించారు. వంటశాలలో విద్యార్థులకు ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, నిత్యావసర సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలతతో కలిసి కార్యాలయం రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ రైతులకు పంట మార్పిడి, భూసారం పెంపుదల, పంట సాగులో అవలంబించవలసిన మెలకువలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ముల్కల్ల లో గల ఇసుక రీచ్ ను సందర్శించి ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ఇసుక తరలించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓ టి పి లేని ట్రాక్టర్ బయటకు వెళ్లకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**జమ్మికుంట జూన్ 19 ప్రజాతీర్పు**




మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ ఒ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు రెండవ రోజు కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులవి గొంతెమ్మ కోరికలు కాదని న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చాలన్నారు. మున్సిపాలిటిలో పని చేసే ఔటోసోర్సింగ్ ఎన్ఎమ్ ఆర్ పిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 2వ పిఆర్సి ప్రకటించి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, కేటగిరి వేతనాలు అమలు చేయాలన్నారు. మున్సిపాల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబుల్ బెడ్రూమ్స్, ఇందిరమ్మ ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. మున్సిపాల్ కార్మికులకు మరణిస్తే దహనం ఖర్చులకు 30 వేల రూపాయలు ఇవ్వాలని ఒక్కపూట 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం మున్సిపాల్లో పనిచేసే శానిటేషన్, వాటర్ వర్క్స్ హరితహారం, ఎలక్ట్రిషన్, డ్రైవర్లకు రక్షణ పరికరాలు అందజేయాలన్నారు. మున్సిపాల్ పరిధిలో పనిచేసే డ్రైవర్లకు, జవాన్లకు మిగతా వారి వలె డ్రైవర్స్ కేటగిరి వేతనం ఇవ్వాలన్నారు. కార్మిక వర్గం తమ డిమాండ్ల కోసం ఆందోళన పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా పరోక్షంగా అండగా ఉంటుందని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి అజ్జు, బి. కుమార్, నాయకులు సులోచన, లతోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 19**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూము మధు ఆధ్వర్యంలో గౌరవ నియూలైనా ప్రభుత్వ విప్ మీూా ఆది శ్రీనన్న గార్లతో ఎఐసిసి అగ్రనేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తూము మధు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను లెక్క చేయని కుటుంబం రాహుల్ గాంధీ గారిదేనని అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం కోసం అహర్నిశలు తమ వంతుగా పనిచేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి దేశానికి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అశీసులు రాహుల్ గాంధీ గారికి ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మునిసిపల్ చేర్మెన్ వైస్ చేర్మెన్ కౌన్సిలర్లు కోఆపషన్ సభ్యులు పట్టణ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యవర్గాలు, పట్టణ కాంగ్రెస్ వార్డు ఇన్చార్జిలు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్స్, వివిధ హోదాలో ఉన్న అన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు , పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గం, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**ఖానాపూర్, జూన్ 19(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిలి శంకర్, పట్టణ అధ్యక్షుడు గొర్రె గంగాధర్ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు రాజూర సత్యం, డీసీసీ అధికార ప్రతినిధి ధోనికేని దయానంద్, కార్యవర్గ సభ్యులు జన్నారపు శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజు నాయక్, తర్లపాడు సర్పంచ్ పోలం సచిన్, నేరెళ్ల సత్యనారాయణ, మదిరి సత్యనారాయణ, అమానుల్లా ఖాన్, బాలసంకుల రాజేందర్, కంఠం రవి, శెట్టి శ్యామ్, మామడ శ్రీనివాస్, మ్యాదరి రాజేశ్వర్, లాందేరి రమేష్, ములుగూరు శ్రీహరి, మగ్గిడి సురేష్, దాసరి రాజేశ్వర్, ఎడ్ల రాజేందర్, జహీర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### పి డి ఎస్ యు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు, గార్ల మండల ప్రతినిధి) జూన్ 19**

గార్ల. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో ప్రజాప్రతినిధులు సందర్శించి సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ముల్కనూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల గేట్ వద్ద పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం మహేష్ కుమార్ మాట్లాడుతూ.. 23 వేల ప్రభుత్వ స్కూల్స్ మూసివేతను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని అన్నారు ప్రవేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి అని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ ఒ మిల్క్ పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలి. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ నిర్మించాలి. నూతన క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేయాలి. సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి.. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిధులను వెంటనే విడుదల చేయాలని అన్నారు . మండలానికి ఒక రెగ్యులర్ ఎంఈఓ నియమించాలి. స్కూల్ కి ఒక రెగ్యులర్ స్వావెంజర్ ని నియమించారు అని అన్నారు లేనియెడల ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం మనోజ్, నరేష్, శృతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ కోర్టు ఆవరణలో నూతన ఏజీపీ కార్యాలయం ప్రారంభం

**ఖానాపూర్, జూన్ 19(ప్రజా తీర్పు ప్రతినిధి):**



ఖానాపూర్ కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) కార్యాలయాన్ని జెఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ శ్రీమతి భవిష్య శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె కార్యాలయాన్ని పరిశీలించి, ఏజీపీ ఆసిఫ్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ, ప్రభుత్వ తరఫున న్యాయ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించే ఏజీపీ కార్యాలయం ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు వెంకట మహేంద్ర, కిషోర్ నాయక్, న్యాయవాదులు బాశెట్టి శివ, కమలాకర్, ఐ. వెంకటేష్, షబ్బీర్ పాషా, నరేంద్ర నాథ్, షేఖ్ ఖదీర్, భూమి రవి తదితరులు పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని అభినందించారు. ఏజీపీ ఆసిఫ్ అలీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ పోరాటయోధుల త్యాగాలు మరువలేము

## వారిని ఆర్థికంగా ఆదుకోవాలి.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 19**



గార్ల. తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు మై స శ్రీనివాస్ డోలి లి సత్యనారాయణ. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలను ఆదుకోవాలని వారికి 250 గజాల స్థలము 25 వేల రూపాయల పెన్షన్ ఆరోగ్య బీమా కల్పించాలని మైసా శ్రీనివాస్ డోలి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల కేంద్రం శుక్రవారంజరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ 2009 నుండి 2014 వరకు తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన వీరుల త్యాగాలని మరువబోమని సర్వస్వం త్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని నిధులు నియామకాలు కావాలని చెప్పి మనవ నర్లు మనకే కావాలని ఆంధ్ర పాలకులకు వ్యతిరేకంగా మడమ తిప్పని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్నారని అన్నారు తెలంగాణ సాధన కోసం బహుముఖంగా అనేక పోరాట రూపాలను విజయవంతం చేయడంలో జిల్లాలో స్థానికమండలం ప్రథమ స్థానంలో ఉన్నదని వారు అన్నారు బస్సు రోకో చోడో వంట వార్పు రైల్ రోకో సమస్త కులాల ఆందోళనలు సకల జనుల సమ్మె బంధులు తదితర పోరాటాలను గార్ల ఉద్యమకారులు నడిపించారని పోలీస్ స్టేషన్లో రోజుల తరబడి మానసిక హింసలకు గురయ్యారని జైలు పాలు కూడా అయ్యారని అన్నారు తెలంగాణ రాష్ట్ర సిద్ధి కోసం పోరాటం చేసినటువంటి వారిని మరవద్దని వారికి ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వ హామీలను అమలు చేయాలని అమలు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆదివారం మహబూబాబాద్ లో జరిగే కోదండరాం అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆనాడు పోరాటం చేసినటువంటి వాళ్ళందరూ కూడా పాల్గొని పై డిమాండ్లను వినతి పత్రాల ద్వారా ఎమ్మెల్సీలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జెవిసి స్థానికమండల సీనియర్ నాయకులు భూక్య నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్జేఏసీ నాయకులు జడ సత్యనారాయణ మాగం లోకేష్ సాగర్ పిల్లలమర్రి వీరస్వామి ఇర్రి రవి తొ దేటి శ్రీనివాస్ సామ్య కోల కుమార్ గౌడ్ ధారావత రవి భీముడు తదితరులు పాల్గొన్నారు. – అనంతరం నెహ్రూ సెంటర్ నుండి జయశంకర్ విగ్రహానికి ప్రదర్శన జరిగింది. ఇట్లు జడ సత్యనారాయణ తెలంగాణ జేఏసీ నాయకులు.



## భైంసా ఏఎస్పి సాయి కిరణ్ ను సన్మానించిన పిఆర్ టి యుటిఎస్ సంఘా నాయకులు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు భైంసా) జూన్ 19**

జిల్లాలోని భైంసా డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పత్తిపాక సాయి కిరణ్ కి పిఆర్ టి యుటిఎస్,సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రమణారావు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా ఏఎస్పీ సాయి కిరణ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులు దుర అలవాట్లు అలవర్చుకోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో భైంసా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గంగాధర్ ఎన్ కృష్ణ ముధోల్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆహత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సలీం మహమ్మద్ ఖాన్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ బాసర మండల కార్యవర్గ సభ్యులు కౌసర్ మరియు నాగన్న సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## కృత్రిమ మేధస్సు పాత్ర అత్యంత కీలకం

**జమ్మికుంట జూన్ 19 ప్రజాతీర్పు**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అధునాతన సాంకేతిక ప్రపంచానికి సంసిద్ధం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్న అక్క మెంటార్షిప్ టీచింగ్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ లెర్నింగ్ పై నోడల్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్ మాట్లాడుతూ, నేటి సమాజంలో కృత్రిమ మేధస్సు ప్రతి రంగములో కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. శిక్షకుడు పి. అవనికేత్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెంటార్ మెంటి ఇంఛార్జ్ డా. ఎం.శామల, అకడమిక్ కో–ఆర్డినేటర్ డా. రాజేంద్రం డా.సి. రాజకుమార్, నోడల్ ఆఫీసర్స్ వి. కిరణ్ కుమార్, ఎల్. రవీందర్, డా. ఎన్. శ్రీనివాస్, అధ్యాపకులు కె. ఉమాకిరణ్, డా.కె. మాధవి, పి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్. మమత, డా. పి. సుష్మ, డా.పి. రవిప్రకాశ్ రావు, ప్రశాంత్, రమేష్, సాయికుమార్, అనూష, అరుణ్ రాజ్, డా. పి. స్వప్న, దీనా, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు

- మద్యం సేవించి పట్టుబడిన 143 మంది మందు బాబులకు జరిమానాలు.
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 19:**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి ఆదేశాల మేరకే నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 143 మంది బాబులను ఈరోజు లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ మేఘన జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

**విధించిన జరిమానాల వివరాలు.**
**22 మందికి ఒక్కొక్కరికి ?4000,రూపాయల జరిమాన.**
**ఒక్కరికి ?5000 రూ. జరిమానా,**
**53 మందికి ఒక్కొక్కరికి ?3000 జరిమానా.**
**59 మందికి ఒక్కొక్కరికి 2,000/– రూపాయల జరిమాన.**
**05 గురికి ఒక్కొక్కరికి 2500–/ రూపాయల జరిమాన.**
**03 రికి ఒక్కొక్కరికి 3500/– రూపాయల జరిమాన.**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు ఏజెంట్ లకు శిక్షణ కార్యక్రమం

**బీర్పూర్.జూన్ 19 (ప్రజా తీర్పు)**



బీర్పూర్ మండలంలోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 తేది 25.06.2026 నుండి ప్రారంభ అవుతున్న దాని పై బీర్ పూర్ మండల బూత్ స్థాయి అధికారులకు మరియు బూత్ స్థాయి ఏజెంట్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమం లో సహాయ ఎన్నికల నమోదు అధికారి మరియు తహసీల్దార్ జి. సుజాత, మాస్టర్ ట్రేనర్ రాజశేఖర్, డి టి శ్రీనివాస్ ల్, ఆర్ ఐ రాహుల్, కార్యాలయ సిబ్బంది, జి పి ఓ లు, బి ఎల్ వో, బి. ఎల్. ఏ లు హాజరైయ్యారు.



## ఆధ్యాత్మిక చిత్రాలకు అనువైన ప్రదేశం జగిత్యాల

### ప్రముఖ సినీ కథా రచయిత జె. కె. భారవి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 19.**

ఆధ్యాత్మిక చిత్రాలకు చక్కనైన ప్రదేశం జగిత్యాల జిల్లా అని, ఇక్కడి పుణ్యక్షేత్రంలు వైభవంగా ఉండి ఆధ్యాత్మిక చిత్రాలకు అనువుగా ఉన్నాయని ప్రముఖ సినీ గేయ, కథా రచయిత, అన్నమయ్య, శ్రీ రామదాసు, పాండురంగ చిత్రాల ఫేం జె.కె.భారవి అన్నారు. శుక్రవారం ఇక్కడి పుణ్యక్షేత్రాల దర్శనార్థం విచ్చేసిన జె. కె. భారవి కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ను కలవడానికి జగిత్యాల లో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా జె. కె. భారవి ని శాలువాతో ఘనంగా సన్మానించారు గుండేటి రాజు. వారి వెంట ప్రముఖ దర్శకుడు ఓం సాయి ప్రకాష్, సంగీత దర్శకుడు కె. లక్ష్మణ్ సాయి, అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షు, శ్రీనాథ్, క్రాంతి ఉన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

**కోరుట్ల జూన్ 19 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీఙ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని, ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు తోట గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, కో-ఆప్షన్ సభ్యుడు బొద్దురి సతీష్‌తో పాటు పుప్పాల ప్రభాకర్, ఎంబేరి సత్యనారాయణ, గుంటుక ప్రసాద్, దాసరి రాజశేఖర్ (టీవీ), నజ్జు, రిజ్వాన్ పాషా, సంఘ లింగం, జిందం లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, ఏఆర్ అక్బర్, ఎతిరాజం నర్సయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంవత్సరీకానికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**నర్సంపేట జూన్ 19 ప్రజా తీర్పు**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కనకదుర్గ ప్రింటింగ్ ప్రెస్ సంపత్ రావు తల్లి సంవత్సరీకానికి నర్సంపేట మండలం ముత్తోజిపేట లో హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండీ అన్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూరుగు నరేష్ సింగం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## మాసాయిపేట్ మండల్ వ్యాప్తంగా బొమ్మరం, పోతన్ శెట్టిపల్లిలో వన మహోత్సవం: ఉపాధి హామీ కూలీలకు అన్నదానం

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 19**

మాసాయిపేట్ మండల వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా బొమ్మరం, పోతినిశెట్టిపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు, గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అన్నప్రసాద వితరణ చేయడం పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేశారు. సేవా దృక్పథంతో ఉపాధి కూలీలకు అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో పోతన్ శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ ఉప్పల ప్రశాంత్, బొమ్మరం గ్రామ సర్పంచ్ మట్టల రమేష్, పంచాయితీ కార్యదర్శి , ఉప సర్పంచ్, వివిధ వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపతిగా అప్ గేడ్ చేయాలి

- జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట జూన్ 19 ప్రజాతీర్పు**



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నీ వంద పడకల ఆసుపత్రిగా రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నిల్కూరి వాసు రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జమ్మికుంట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు అనంతరం అక్కడ ఉన్న పేషంట్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 300 పైచిలుకు కోడలుగా ఉన్నటువంటి జమ్మికుంట గా అస్పత్రి గ్రామాలకు కూడలిగా ఉన్నటువంటి జమ్మికుంట పట్టణంలో ఉన్న ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి అందుకు తగిన డాక్టర్లను సిబ్బందిని వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలం నుండి 30 పడకల ఆసుపత్రిగా పరిమితం చేశారని రెండు నెలల క్రితం 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ ఆచరణలో అడుగు ముందుకు పడలేదన్నారు. చిన్న చిన్న ప్రమాదాలు జరిగిన ఎక్స్రే సౌకర్యం లేకపోవడం వలన సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీనితో ఆర్థిక భారం పడుతుందన్నారు స్కానింగ్ సెంటర్ లేకపోవడం వలన స్థానిక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు పేషంట్ల నుండి పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పేషెంట్లకు అన్ని రకాల టెస్టులు చేయాలని అన్నారు. డయాలసిస్ సెంటర్ ప్రకటించి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు అమలు కావడం లేదని దీనివలన డయాలసిస్ పేషెంట్లు హనుమకొండ కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా పేపర్ ప్రకటనలకే డయాలసిస్ కేంద్రం మంజూర అయిందని ప్రకటిస్తున్నారని ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు హాస్పటల్లో సరిపడా డాక్టర్ లేకపోవడం వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను మరియు స్టాఫ్ నర్స్ తో పాటు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది దూర ప్రాంతాల నుండి కాకుండా జమ్మికుంట లోనే నివాసం ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమయపాలన పాటించని ఎల్ డి సి, యూ డి సి, ఫార్మసిస్టులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



## సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్

- సూర్యాపేట ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 19**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు సూర్యాపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ గారికి డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సైలు మరియు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి, గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు. అనంతరం సిబ్బంది నిర్వహించిన కవాతును పరిశీలించిన ఎస్పీ గారు, వారి యూనిఫామ్స్ మరియు కిట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్పీ గారు మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులను, శాంతిభద్రతల నిర్వహణ ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. పిర్యాదులు, కేసులు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలి, కోర్టులతో సమన్వయంగా పని చేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం ప్రాథమిక విధి, బాధ్యత అన్నారు. సిబంది విధులను పర్యవేక్షణ చేయాలి సమర్థవంతంగా పని చేసేలా నైపుణ్యాలను వృద్ధి చేయాలను అన్నారు. జిల్లా కేంద్రంలో అప్రమత్తంగా ఉంటూ నేరాలను పటిష్టంగా నిరోధించాలని అన్నారు,

### 20 సీసీ కెమెరాల ప్రారంభం:

ప్రజల రక్షణ మరియు ట్రాఫిక్ నియంత్రణను మరింత బలోపేతం చేయడంలో భాగంగా పట్టణ కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మరో 20 సీసీ కెమెరాలను ఎస్పీ గారు ప్రారంభించారు. వీటిని తక్షణమే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని అత్యంత సురక్షిత పట్టణంగా మార్చడమే మా ప్రాధాన్యత. ముఖ్యంగా మహిళల, విద్యార్థినుల భద్రతకు మేము అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. మహిళలను వేధించే వారిపై, ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం పాఠశాలలు, విద్యాసంస్థలు ప్రారంభమైనందున, విద్యార్థినుల భద్రత పట్ల అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. పోలీస్ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు సరికొత్త విధానాన్ని అమలు చేస్తున్నాం. ప్రజల నుండి ఏదైనా ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు నేరుగా బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. అక్కడికక్కడే కేసులు నమోదు చేసి తక్షణ సహాయం అందిస్తున్నాం. దీనివల్ల బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దకే పోలీసు సేవలను చేరవేస్తున్నాం." ప్రజలకు ఇబ్బందులు కలిగించే రౌడీషీటర్లు, భూకబ్జాదారులు, చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై పూర్తిస్థాయి నిఘా ఉంచుతాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక నివారణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నాం." ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఎస్సైలు ఏడు కొండలు, మహేందర్, శివతేజ, సందీప్, వెంకన్న, రహిముద్దీన, ఏఎస్సై శంకర్, మరియు స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డిసిఆర్బి సిబంది ఎస్ఐ యాకూబ్, ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, సీసీ సందీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 19 ప్రజా తీర్పు**

నెక్కొండ మండలం నాగారం గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వాసం సుధాకర్ సమత కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్,మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,క్లస్టర్ ఇంచార్జ్ కారింగుల సురేష్ గౌడ్,మాజీ సొసైటీ చైర్మన్ బండా సత్యనారాయణ రెడ్డి,వాగ్య నాయక్,దేవానబోయిన వీరభద్రం,మాజీ సర్పంచ్ లు శీలం వెంకన్న,జల్లే సుదర్శన్,మరియు గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు.

### వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా ) జూన్ 19**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి ఆదేశాల మేరకే నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 143 మంది బాబులను ఈరోజు లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ మేఘన జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

**విధించిన జరిమానాల వివరాలు.**

1.22 మందికి ఒక్కొక్కరికి ?4000,రూపాయల జరిమాన.
2.ఒక్కరికి ?5000 రూ. జరిమానా 3.53 మందికి ఒక్కొక్కరికి ?3000 జరిమానా.
4. 59 మందికి ఒక్కొక్కరికి 2,000/- రూపాయల జరిమాన.
5.05 గురికి ఒక్కొక్కరికి 2500-/ రూపాయల జరిమాన.
6.03 రికి ఒక్కొక్కరికి 3500/- రూపాయల జరిమాన.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "ఞాతీతీఅజవ ఞాశ్రీఅజవ" కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట, జూన్ 19,(ప్రజా తీర్పు )**

కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయ, పేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత మరియు రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు , మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 23న అశ్వారావుపేటకు హరీష్ రావు రాక

## హరీష్ రావు పర్యటనతో క్యాడర్‌లో కొత్త జోష్!

**అశ్వారావుపేట, జూన్ 19,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ దళం సరికొత్త వ్యూహాలతో కదనరంగంలోకి దూకుతోంది. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఈ నెల 23వ తేదీన బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అశ్వారావుపేట నియోజకవర్గానికి రానున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ ముఖ్య నేతలు, క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ మీడియాకు వివరాలు వెల్లడించారు.

### ఐదు మండలాల్లో సమన్వయ కమిటీలు

?హరీష్ రావు పర్యటనను గ్రాండ్ సక్సెస్ చేయడం కోసం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ప్రత్యేక సమన్వయ కమిటీలను కో-ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతి మండల కమిటీలో 6 నుండి 8 మంది చొప్పున సభ్యులు ఉంటారని, మొత్తంగా దాదాపు 40 మందితో కూడిన ఈ భారీ సమన్వయ బృందం హరీష్ రావు పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తుందన్నారు.

### బూత్ స్థాయి కమిటీలతో పటిష్ట కార్యాచరణ!



?నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 183 పోలింగ్ బూత్‌లలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి తిరుగులేని శక్తిగా మార్చేందుకు బీఆర్ఎస్ నాయకత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఒక బలమైన బూత్ ఆర్మీని రంగంలోకి దించుతోంది. ఈ వ్యూహాత్మక ప్రణాళిక ద్వారా ప్రతి బూత్ పరిధిలో ముగ్గురు చొప్పున నియోజకవర్గం మొత్తంలో దాదాపు 550 మందికి పైగా కార్యకర్తలు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పార్టీ బాధ్యతలను భుజాన వేసుకోనున్నారు.

### 23న అవగాహన సదస్సు శ్రేణులకు దిశానిర్దేశం

?ఈ నెల 23వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక శ్రీ శ్రీ కళ్యాణ మండపం హాల్‌లో భారీ అవగాహన సదస్సు జర గనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్న హరీష్ రావు రాబోయే రోజుల్లో పార్టీ అనుసరిం చాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణు లకు దిశా నిర్దేశం చేయ నున్నారు. నియోజకవర్గంలోని గులాబీ కార్యకర్తలు, నాయకులు అంతా భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ముఖ్య నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్, సంక ప్రసాదు,జల్లిపల్లి శ్రీరామమూర్తి, జూపల్లి రమణారావు,జుజ్జురి శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్,రాజమోహన్ రెడ్డి, వగ్గెల పూజ, భూక్య ఉదయ జ్యోతి, సీతారామ స్వామి, భూక్య ప్రసాద్, స్వయం వీరభద్రం, రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిన్న లెటర్ ఇస్తే, రేపు ఎమ్మెల్యే పేరుతో అత్యవసర మీటింగ్ ఎందుకు?

- ఏ డి ఎం సి. నియామకంలో భారీ కుట్ర: నర్సంపేట మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్- 28వ వార్డ్ కౌన్సిలర్ జూలూరి రోజా రాణి

**నర్సంపేట జూన్ 19 ప్రజా తీర్పు**




నర్సంపేట మునిసిపాలిటీలో ఏ డి ఎం సి. నియామకంపై నిన్న కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వగానే, రేపు 20-06-2026 న "స్థానిక ఎమ్మెల్యే ఆదేశానుసారం అత్యవసర సమావేశం" ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని లి28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజా రాణి తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా రోజా రాణి మాట్లాడుతూ నిన్న మేము ప్రభుత్వ నిబంధనల ప్రకారం-ాణవీజ ఏ డి ఎం సి. నియామకం చేపట్టాలని లెటర్ ఇచ్చాం. 24 గంటలు గడవకముందే, రేపు 20వ తారీకున ఎమ్మెల్యే పేరు చెప్పి అత్యవసరంగా మీటింగ్ పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది? దేనికోసం ఈ హడావుడి? ఎవరి లబ్ది కోసం ఈ మీటింగ్? ప్రభుత్వం నియమించిన . ఏ డి ఎం సి.ని తొక్కిపెట్టి, అర్హత లేని వ్యక్తిని, సొంత మనిషిని అనౌన్స్ చేసి లబ్ది పొందడానికే ఈ హడావుడి మీటింగ్ అని . ఎమ్మెల్యే ఆదేశం అని చెప్పి ఆర్ పి. లను బెదిరించి, హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామని భయపెట్టడం ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని, ప్రభుత్వాన్ని మోసం చేయడమేనని రేపు 20-06-2026 న పెట్టిన మీటింగ్‌లో ఆర్ పి. లపై ఒత్తిడి తెచ్చి, ఇష్టారాజ్యంగా నిర్ణయం తీసుకొని అర్హత లేని వారిని . ఏ డి ఎం సి గా ప్రకటిస్తే ఊరుకునేది లేదని. ప్రజలకు ఇష్టం లేకుండా, చట్టబద్ధమైన అర్హతలు లేని వారిని ఏ డి ఎం సి. గా నియమిస్తే భారతీయ జనతా పార్టీ తరఫున, మహిళా మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు. కమీషనర్ వెంటనే ఈ అత్యవసర మీటింగ్‌ను రద్దు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, అర్హతలు ఉన్నటువంటి వ్యక్తిని జిల్లా కలెక్టర్ ఆమోదం ఉన్న అధికారినే నియమించాలని . లేదంటే చట్టపరమైన, ప్రజా పోరాట చర్యలకు కూడా వెనుకాడబోము అని హెచ్చరించారు.

# స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా రంగనాధ స్వామి నియామకం

**నర్సంపేట జూన్ 19 ప్రజా తీర్పు**



తేదీ. 19.06.2026.. వరంగల్ జిల్లా ఎక్సయిజ్ థర్డ్ ఆడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా శ్రీ దాస్యం రంగనాధ స్వామి కి ఇటీవల హై కోర్ట్ ఉత్తర్వులు జారిచేయగా జిల్లా న్యాయమూర్తి నిర్మల గీతాంబా ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేశారు. ఈ పదవిలో ఒక సంవత్సరం కొనసాగుతారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు లోక్ అదాలత్ ద్వార ఈ నెల 20 శనివారం రోజున కేసులు పరిష్కారం చేయాలని సూచించారు... ఈ సందర్భంగా నర్సంపేట బార్ అసోసియేషన్ సీనియర్ న్యావాదులు,జూనియర్ న్యాయవాద బృందం రంగనాథ స్వామి కి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలం

**బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్, పచ్చిమట్ల**

**హుస్నాబాద్ జూన్ 19 ప్రజా తీర్పు**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా బీసీ లను ఆదుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయ్యిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. గత సంవత్సరం రాజీవ్ యువ వికాసం పేరిట రూ.50 వేల నుండి రూ.10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇస్తామని పెద్ద ఎత్తున దరఖాస్తులు తీసుకుని ఇప్పటికి ఒక్కరికి కూడా రుణం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా బీసీలకు సంబంధించి లక్షల మంది నిరుద్యోగ యువత సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు పెట్టుకుని, ప్రభుత్వ ఉద్యోగాలు రాక జీవితంలో స్థిరపడతాం అనుకునే యువతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భరోసా కల్పించడంలో తీవ్రంగా విఫలం కావడం జరిగిందని విమర్శించారు. దరఖాస్తులు తీసుకుని సంవత్సరాలు గడిచినా , రుణాలు ఎందుకు ఇవ్వడంలేదని బీఎస్పీ పక్షాన డిమాండ్ చేశారు. యువత ఇచ్చిన దరఖాస్తులు ఆన్ లైన్ లో పొందుపరిచారా? లేక ఏదైనా చెత్తకుప్పలో పారేశారా? అనే సందిగ్ధం నెలకొంది అన్నారు. గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు ఒకసారి తూతూ మంత్రంగా రూ.50 వేల రుణాలు అందజేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పరిచి నిధులు కేటాయించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. నిధులు లేకపోతే ఆ కుల వృత్తులు ఎలా అభివృద్ధి చెందుతాయని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పరిచిన 33 కార్పొరేషన్లకు యుద్ధ ప్రాతిపదికన ప్రతి కార్పొరేషన్ కు రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీసీలను ఆదుకోకపోతే వచ్చే ఎన్నికలలో బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు డేగల వెంకటేష్, దుంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 19**



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ వేములవాడ అంగన్వాడి కేంద్రంలో పులి శారద చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులి శారద మాట్లాడుతూ" జీవితాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందని, అక్షరాభ్యాసం అనేది హిందూ సాంప్రదాయంలో పిల్లలకు విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టే పవిత్రమైన కార్యక్రమం అని, అక్షరం అంటే నాశనం లేనిదని, అభ్యాసం అంటే నేర్చుకోవడం అని, దీనినే విద్యారంభం లేదా అక్షరారంభం అని కూడా అంటారని, సాధారణంగా పిల్లలకు రెండు నుండి ఐదు సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత ఈ వేడుకను జరిపిస్తారని, ఈ కార్యక్రమానికి వసంత పంచమి, విజయదశమి లేదా పిల్లల జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం వంటి రోజులను చాలా శ్రేష్టమైనవిగా భావిస్తారని, పిల్లలను పూజా మందిరంలో కూర్చోబెట్టి, సరస్వతి దేవికి లేదా ఇష్టమైన దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, ఆ తర్వాత పండితులు లేదా పెద్దలు పిల్లల చేత పలక మీద బలపంతో "ఓం నమశ్శివాయ" లేదా "ఓం శ్రీ గణేశాయ నమః" అని మొదటి అక్షరాలు దిద్దిస్తారని, పాఠశాలలో బోధించడం మాత్రమే చదువు కాదని, వారిని జీవితంలో ఆచరించే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, మహిళా సంఘాల సమాఖ్య రిసోర్స్ పర్సన్ గొడిసెల రేణుక పాల్గొన్నారు.



# నన్ను మానసికంగా వేధిస్తున్నారు అంటూ ఎస్పీకి ఫిర్యాదు

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 19**

కోబ్బరి కాయలు ఫోటోలు అమ్ముకునే నా మనవి ఏమనగా కొండ్లెపు ముత్యం తండ్రి లక్ష్మీరాజం వ॥45సం॥లు, కులం మోచి ఎస్సీ, నివాసం: వేములవాడ. నేను ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మోచి సంఘం అధ్యక్షునిగా పని చేస్తున్నాను. నేను భీమేశ్వర దేవాలయం ఎదురుగా ఇనెం. 9-8-90/బి గల షాపులో కొబ్బరికాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నాను. దీనిలో మ్ముకునే సమయంలో గత వారం. భాగంగా వేములవాడ పురపాలక సంఘం రోడ్డుపై కొబ్బరి రోజుల నుండి శ్రీయుత కార్యనిర్వహణాధికారి శ్రీరారాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ రమాదేవి గారి ఆదేశాల మేరకు సుమారు 20మంది దేవాలయ సిబ్బంది నన్ను మానసికంగా వేధిస్తూ, నువ్వు ఇక్కడ నుండి దుకాణం తీసివేయాలి. దౌర్జన్యంగా నా షాపులోకి ఎఇఓ శ్రావణ్, నూగూరి నరేందర్, రాంకిషన్రావు, భగవంతరావు జయకుమారి, గడ్డం రాజేందర్, భరత్, గంగిశెట్టి సాయి, ఎస్పిఎఫ్ సిబ్బంది చొరబడినారు. అంతేకాకుండా మోచి సంఘంనకు చెందిన వ్యక్తి నువ్వు అయితే రోడ్డు మీద షాపు పెట్టుకుంటావా అంటూ నన్ను కులం పేరుతో దూషించినారు. చట్టం మోచి కమ్యూనిటికి చెందిన మీకు ఒకలా ఉంటుందా అంటూ నన్ను కులం పేరుతో దూషించినారు. ఆ సమయంలో మైలారం శ్రీనివాస్, వంగళ శ్రీనివాస్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్లు ఉన్నారు. కావున నన్ను కులం పేరుతో దూషించి నన్ను మానసికంగా వేదించిన శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఇట రమాదేవి, ఎఇఓ శ్రావణ్, నూగూరి నరేందర్, రాంకిషన్రావు, భగవంతరావు జయకుమారి, గడ్డం రాజేందర్, భరత్, గంగిశెట్టి సాయి, ఎస్పిఎఫ్ సిబ్బంది తదితరులపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవాలని తమరిని సవినయముగా కోరుతున్నాము.

# ఏ డి ఎం సి పోస్టును ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి కమిషనర్‌కు ఎవరు అధికారం ఇచ్చారు

- కమిషనర్ ఏ డి ఎం సి. పోస్టు నియామకంలో అత్యుత్సాహం ఎందుకు
- ఏడిఎంసి. పోస్టుపై పిర్యాదు చేసిన పట్టించుకోని జిల్లా కలెక్టర్

**నర్సంపేట జూన్ 19 ప్రజా తీర్పు**



జిల్లా కలెక్టర్ వైఖరిపై అనుమానాలు. రాజకీయ నాయకులకు తలోగ్గి పోస్టులు పంచితే ప్రజల ముందు సమాధానం చెప్పాల్సిందే.. బి.ఆర్.ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ నర్సంపేట పట్టణ మహిళా సమైక్యలో ప్రభుత్వ పోస్టును నామినేట్ పోస్టులాగా నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఏడిఎంసి నీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల తో ప్రభుత్వ పోస్టు సైతం నోటిఫికేషన్ క్వాలిఫికేషన్ లేని వ్యక్తులకు రాజకీయ నామినేట్ పోస్టులాగా నియమించడం ఏంటని ప్రశ్నించారు. ఇంత త్వరగా నియామకం చేపట్టడంలో ఉన్న ద్వంద నీతి ఏమిటో. స్వలాభం కోసం ప్రభుత్వ నియామకాన్ని మీ అధికార దుర్వినియోగంతో ఒకరికి కట్టబెడతారా. మీరు రాజకీయ నాయకుల లేక ప్రభుత్వ అధికారా. ప్రభుత్వం మీకు జీతం ఇచ్చేది రాజకీయాలు చేసే నాయకుల మెప్పు పొందడానికా.. తక్షణమే రేపు మీరు తీసుకునే నిర్ణయాన్ని పునసమీక్షించకపోతే మహిళా సంఘాలతో మీ ఆఫీస్ ముందు పోరాటాలకు మేము సిద్ధం అవుతామని అన్నారు, తెలంగాణ రాష్ట్ర లో నర్సంపేట అంతర్భాగం కాదా లేదా ప్రభుత్వ నిబంధనలు, ప్రత్యేక రాజ్యాంగం సపరేట్ గా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ డి ఎం సి. ల బదిలీల లో భాగంగా మే 4 నా జనగామ నుండి నర్సంపేట కు బదిలీ అయి వచ్చిన ఏ డి ఎం సి.ని జాయిన్ కాకుండా రాజకీయ వత్తిడి తెచ్చి వెనక్కి పంపడం వెనుక ఉన్న రహస్యం ఈదేనా.. నిన్నటిదాకా టిఎల్ఎఫ్ కు అధ్యక్షురాలుగా ఉన్న ఆమె రెండు సంవత్సరాల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) చేయకుండా మహాసభ జరపకుండా కనీసం ఓబి కార్యవర్గానికి తెలియపరచకుండా రాజీనామా చేసిన వ్యక్తి ఎలా అర్హురాలు అయితదో సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. మెప్మా అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే సి డి ఎం ఏ వరకు కూడా వెళ్లి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.



# యాప్ తో రైతులకు వెతలు తప్పవా?

**బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి**

**హుస్నాబాద్ జూన్ 19 ప్రజాతీర్పు**

రైతులు ఎరువుల కోసం ఉపయోగించే యాప్ తో ఇబ్బందులు తప్పేటట్లు లేవని, పాత పద్ధతినే అనుసరించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డివిజనల్ అగ్రికల్చర్ అధికారి( ఏ డి ఏ ) కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాజు కు వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం లాగే రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. గతంలో రైతులు వ్యవసాయ పనులు వదులుకొని రోజులకొద్దీ ఫర్టిలైజర్ షాపుల వెంట తిరగవలసి వచ్చిందని, ఇలాంటి పరిస్థితి తీసుకురాకుండా సకాలంలో రైతులకు అన్ని అందే విధంగా చూడాలన్నారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన ఎరువుల యాప్ ద్వారా అవగాహన లేకపోవడంతో రైతులు అయోమయంలో పడవలసిన పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పుడు యాప్ ఓపెన్ అవుతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దీనిని ఎత్తివేసి పాత పద్ధతిలోనే ఎరువులు అందించాలని కోరారు. అలాగే నకిలీ విత్తనాలపై నిఘా ఉంచాలని, నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసేవారి పై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్లకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలు సకాలంలో అందించే విధంగా చూడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ సీనియర్ నాయకుడు చిత్తారి శ్రీనివాస్, ఐలేని గాల్ రెడ్డి, భూక్య రాజు, మంద జానకిరామ్ రెడ్డి ఉన్నారు.

# విగ్రహా ఆవిష్కరణ చేయడం అదృష్టం

- పొలాసలో ఆంజనేయ స్వామి విగ్రహా ఆవిష్కరణ పాల్గొన్న మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్..

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 19**



శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో సహస్ర లింగాల దేవాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి గారితో పాటు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు కరువు కాటకాలు రాకుండా చూడాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ నాగభూషణం గారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆడువాల జ్యోతి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020